ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 11 ఏప్రిల్, 2024 | పేజీలు : 07

## మద్యం మత్తులో యువకుల వీరంగం


7లో

# నాచగిరి క్షేత్రంలో... ఆధ్యాత్మిక వైభవం

**ఉగాది పర్వదినాన క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గురు మదనానంద పీఠాధిపతి**

**వైభవంగా శత ఘటాభిషేకం**





**ప్రజాపక్షం/గజ్వేల్ :** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది. ఆలయ నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శత ఘటాభిషేకం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా 108 కలశాలచే స్వామివారికి విశేషాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర ఘనంగా నిర్వహించారు. అలాగే ఉగాది క్రోధి నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు క్షేత్రానికి పోటెత్తగా, హరిద్రా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. షడ్రుచులచే తీర్చిదిద్దిన ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ నేతృత్వంలో సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేయగా, వేద పండితులు గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. గజ్వేల్ కోర్టు జడ్జి శ్రీమతి ప్రియాంక నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకోగా, సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ ఘనంగా సత్కరించారు. అలాగే ఆలయ అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందజేశారు. గత 11 రోజులుగా క్షేత్రంలో ప్రతినిత్యం నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. క్షేత్రాన్ని శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి, శ్రీక్షేత్రం పీఠాధిపతి శ్రీ మదుసూదనానంద సరస్వతి స్వామీజీలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలాగే శ్రీలక్ష్మి నృసింహ స్వామివారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు, క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదిన సంబరాలను సిబ్బంది, దాతలు, అర్చకులు, వేద పండితులు, అధికారులు, అనధికారులు, భక్తుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** రంజాన్ పండగ మత సామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ముగింపు వేడుక అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం, పేదలకు తోడ్పడడం ఈ పండగ మానవాళికి ఇచ్చే సందేశమని, మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని సీతక్క అన్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ

**ప్రజాపక్షం/హన్మకొండ :** రంజాన్ పండుగ (ఈద్ఉల్‌ఫితర్) ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ గంగా జమునా తెహజీబ్ ను కాపాడుకోవటంలో ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఏకమై విద్వేష రాజకీయాలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# వంద రోజుల్లో మెదక్ నియోజక వర్గం అభివృద్ధి



**వివిధ పథకాల ద్వారా 15 కోట్ల రూపాయల నిధులు**

**టిఎస్ఎఫ్ఐడిసి పథకం ద్వారా 62.11 కోట్ల రూపాయలు**

**మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్**

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** వంద రోజుల్లో మెదక్ నియోజక వర్గం అభివృద్ధి జరుగుతుందని,వివిధ పథకాల ద్వారా 15 కోట్ల రూపాయల నిధులు వచ్చాయని, టిఎస్ఎఫ్ఐడిసి పథకం ద్వారా 62.11 కోట్ల రూపాయలు విడుదల అయ్యాయని,మెదక్ పార్లమెంట్ స్థానాని కాంగ్రెస్ పార్టీయే కైవసం చేసుకుంటుంది. మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ పట్టణంలో చౌరస్తాల సుందరీకరణతో పాటు పార్క్ నిర్మాణం చేస్తామని, తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క ఎంపి సీటురాదని పేర్కొన్నారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరిగినాయ అంటే బూతద్దంలో పెట్టి చూడాల్సిన పరిస్థితి దాపురించిందని మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. ఎక్కడ చూసినా అవినీతి లెక్కలు తప్ప అభివృద్ధిని చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరుగ్యారెంటీల పథకాల అమలుతో పాటు నియోజక వర్గాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన అన్నారు. మెదక్ నియోజక వర్గానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు, ఎస్‌డిఎఫ్, ద్వారా 10 కోట్ల రూపాయల అభవృద్ధి పనులతో పాటు మెదక్ పట్టణానికి టిఎస్ఎఫ్ఐడిసి ద్వారా 37.5 కోట్లు, రామాయంపేట పట్టణ అభివృద్ధి పనులకు 25.06 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను శంఖుస్థాపన చేసుకున్నామని ఆయన తెలిపారు. మొత్తంగా నియోజక వర్గ అభివృద్ధికి వంద రోజుల్లో రూ. 88.00 కోట్లతో శ్రీకారం చుట్టామని ఆయన పేర్కోన్నారు. అలాగే పట్టణాలను సుందరీకరించుకునేందుకు అందమైన చౌరస్తాల నిర్మాణంతో పాటు మెదక్ పట్టణంలో పార్క్ నిర్మాణం, మెదక్ ఖిల్లా ను అభివృద్ధి పర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే మరింతగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకోని మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో మొట్టమొదటి స్థానంలో ఉంచుతానని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ర్టాషంలో బిఆర్ ఎస్ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని ఇంధిరా గాంధీ గెలిచిన తరువాత నేడు మా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. మెదక్ ఎంపి స్థానాని కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్ ను ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ముస్లిం కుటుంబసభ్యులకు నిత్యావసరాల పంపిణీ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ 2వ డివిజన్ గుండ్లసింగారంలో రంజాన్ మాసం సందర్భంగా గులాం మునవర్ హుస్సేన్, ఎండీ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబ సభ్యులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అజీజ్ మీర్జా, మాజీ కార్పోరేటర్ కల్పన, మండల అధ్యక్షులు మాదాసి అజయ్, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, గాదె రాజయ్య, పుట్ట తిరుపతి, మాదాసి దయాకర్, నమిండ్ల భాస్కర్, రేణుకుంట్ల రాజేష్, యోసేబ్, రాజ్‌కుమార్, ప్రభాకర్, ప్రదీప్, సుల్తానా, రజియా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేలేరులో చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీకార్యదర్శి జె రవికుమార్ చలివేంద్రాన్ని ప్రారంబించారు వేసవికాలంను ద్రుష్టిలో ఉంచుకొని ఎండల ప్రభావం అధింకగా ఉండడంవలన ప్రయాణీకులు ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంతో వేలేరు జడ్‌పిఎస్ఎస్ పాఠశాల 198889 ఎ సెక్షన్ బ్యాచ్ పూర్వవిధ్యార్థులు డి, రేణుక, ఎం రమాదేవి, కె శోభ, ఎండి సాజిత్‌ఫాతిమా, ప్రసూన,కె రాజిరెడ్డి,సి రాజిరెడి, పి అమరేందర్‌రెడ్డి, ఎండి హాఫీజ్,ఎం రవిందర్,టి కనుకయ్య, యంసాని శ్రీధర్,సిహెచ్ సిద్దేశ్వరకళ్యాణ్, జె నారాయణ ఆర్ధిక సహాయ సహకారాలతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామకార్యదర్శి జె రవికుమార్, గ్రామకారోబార్ కళ్యాణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంటా రవికుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ధర్మారంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎత్తున హాజరై భారీ కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శివనగర్‌లోని తన ఇంటి వద్ద రక్తదాన శిబిరం తోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా రవికుమార్ మాట్లాడుతూ.. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పెసరు విజయచందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గట్టికొప్పుల రాంబాబు, కంది క్రాంతికుమార్, రాధారపు శివకుమార్, గోదాసి అశ్వినికుమార్, నియోజకవర్గ నాయకుడు గటికె నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** ఉపాధీ హామీ, మంచినీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడివో గుండె బాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఉపాధీ హామీ సిబ్బందికి ఉపాధీ హామీ పనులపై మంచినీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఉపాధీ హామీ పనులు ఉదయం 6 గంటలకే ప్రారంభించి 11 గంటల వరకు ముగిసే విధంగా పనిచేయించాలని, ప్రతి ఒక్క ఉపాధీ హామీ కూలీ కొలతల ప్రకారం పనిచేసి 300 రూపాయల వేతనం పొందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధీ హామీ పని స్థలంలో నీడ, నీరు, ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి మంచినీరు అందే విధంగా వేసవికాలంలో ఎలాంటి మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఉపాధీ హామీ పనులను, మంచినీటి సరఫరా, నర్సరీ ని ప్రతిరోజు పరిశీలించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జి. విమల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నీటి పొదుపుపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/గీసుకొండ :** వేసవి కాలం దృష్ట్యా బోరు బావులు, బావుల్లో నీరు అడుగంటున్నందున గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నీటి వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన అన్నారు. గ్రామాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న ప్రత్యేక చర్యలను గ్రామస్థాయిలో పరిశీలించేందుకు బుధవారం మండలంలోని కోనాయిమాకుల, గీసుకొండ గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో మిషన్ భగీరథతోపాటు అందుబాటులో ఉన్న చేతిపంపులను, బోరు బావులను, బావులను వాడుకలోకి తీసుకవచ్చి నీటి సమస్యలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని గీసుకొండ గ్రామంలో బావులు, వాటర్ ట్యాంకులను పరిశీలించారు. నీరు వృథా కాకుండా నీటి లికేజీలను అరికట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గీసుకొండ, బాలాయపల్లి గ్రామాల్లో 1076 కుటుంబాలకు మూడు ట్యాంకులు, మూడు బావులు, నాలుగు బోర్ బావులు, 12 చేతి పంపుల ద్వారా ఎలాంటి సమస్యలు లేకుండా నీటిని అందిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్ డీపీఓకు వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవేందర్, మండల పంచాయతీ అధికారి ఆడెపు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, సిబ్బంది అలీ, రాజు, భద్రి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/శాయంపేట :** హన్మకొండ జిల్లా శాయంపేట మండల వర్కింగ్ జర్నలిస్టుల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని ఐజేయు అనుబంధ టీయూడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రటరీ గన్ను సంతోష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షులుగా కాళేశ్వరం నర్సయ్య, ప్రధానకార్యదర్శిగా రంగు శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా చల్ల రాజిరెడ్డి,ముఖ్య సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు దుంపల మహేందర్ రెడ్డి,బాసాని నాగభూషణం, ఉపాధ్యక్షులుగా కొమ్ముల సతీష్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు బలిజే వేణు, కొత్తపల్లి నవీన్, మాలోతు దేవ్ సింగ్,తుడుం క్రాంతి కుమార్, కొడిమాల రాజేందర్, అంకేశ్వరపు వంశీ, చెన్నబోయిన బుచ్చి బాబు, బంక ప్రవీణ్, బాసాని మల్లిఖార్జున్, జక్కుల క్రిష్ణమూర్తి, సురేష్, గిరిబోయిన రాజు, తుడుం రవిందర్, రాజు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** మండలంలోని శంభునిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపిడివో బాబు గ్రామంలో నీటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులకు సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని నర్సరీ లో మొక్కల పెంపకం పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపిడివో మండల ప్రజా ప్రతినిధులను, ప్రజలను కోరారు. మాజీ గ్రామ సర్పంచ్ పెండ్యాల రవీందర్ రెడ్డి, ఏపివో రమేష్, పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అనుమతి లేకుండా రాజకీయ సభలు నిర్వహించరాదు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** ముందస్తు అనుమతి లేకుండా రాజకీయపరమైన సభలు, సమావేశాలు నిర్వహించరాదని జిల్లా అదనపు కలెక్టర్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయపార్టీల నాయకులతో ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్‌లో పాటించాల్సిన సూచనల విషయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి మైక్‌లు గానీ, డీజేలు గానీ ప్రచార రథాలు నడుపకూడదన్నారు. ఏదైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు, తహశిల్దార్ పాల్గొన్నారు.

## కోతి ఉప్పలయ్య మృతి పార్టీకి తీరనిలోటు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** దేవుప్పుల మాజీ ఎంపీపీ కోతి ఉప్పలయ్య మృతి కాంగ్రెస్‌పార్టికి తీరనిలోటని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుధవారం కాంగ్రెస్‌పార్టి సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలతో కలిసి ఉప్పలయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలయ్య తొలి నుంచి కాంగ్రెస్‌తోనే పయనమై తుది శ్వాస విడిచే వరకు కాంగ్రెస్‌పార్టీలోనే ఉన్నారని మంచి నాయకుడిని కోల్పోయామన్నారు. పరామర్శించిన వారిలో పాలకుర్తి మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, బైరు భార్గవ్, తదితరులున్నారు.

## వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** వాహనదారులు వాహనాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ అన్ని పత్రాలను వాహనదారులు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఏ పత్రాలు లేకపోయినా వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్లపై వాహనాలను జాగ్రత్తగా నడుపాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు సాయిప్రసన్నకుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి మృతి పట్ల వెంకట్రాములు సంతాపం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** షతరంజీ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక మదనయ్య సతీమణి రాజ్యలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బుధవారం రాజ్యలక్ష్మి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే పలువురు చేనేత సంఘాల నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి రాజ్యలక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ పట్టణ రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊకంటి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పల్లె బక్కిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పింగిళి పాపిరెడ్డి, సహాయ కార్యదర్శిగా కట్కూరి కిషన్ రెడ్డి, కోశాధికారిగా పెండ్యాల రవీందర్ రెడ్డి, డైరెక్టర్లుగా చల్లా సుధాకర్ రెడ్డి, పెండ్యాల వెంకట్ రెడ్డి, పెండ్యాల ఆదిరెడ్డి, పల్లె కొమురారెడ్డి లు ఎన్నికయ్యారు. కాగా వీరి ఎన్నిక పట్ల రెడ్డి సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శౌరిరెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కాజీపేట :** బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఫాతిమా నగర్ పీడీటీసీ సెంటర్‌లో బాలవికాస ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా గ్రూపు ప్రోగ్రాం మేనేజర్ లతారెడ్డి, వాటర్ ప్రోగ్రాం మేనేజర్ ప్రతాప్‌రెడ్డి బాలమోహన్, కిరణ్‌కుమార్, వివిధ ప్రోగ్రాంల మేనేజర్లు మంజులారెడ్డి, శివరాం, కోఆర్డినేటర్లు, ఉద్యోగులు శౌరిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షాలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన కేక్‌ను శౌరిరెడ్డి సతీమణి శోభారెడ్డి కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్‌లు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి ప్లాట్లు అమ్ముకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తహసీల్దారు రాజకుమార్ అధ్యక్షతన బుధవారం జరిగిన గ్రామసభలో ప్రజలు అధికారులను కోరారు. అలాగే మండల కేంద్రం చుట్టు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వ్యక్తులపై గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు. ఇలా ఇల్లీగల్‌గా వెంచర్లు చేస్తున్న వ్యక్తులు ప్రజలను మోసం చేసి ఇప్పటికే చాలా ప్లాట్స్ అమ్మకాలు జరిపినట్లు ప్రజల ఆరోపణలు చేశారు. ఆ వెంచర్ల ముందు ప్రభుత్వ అనుమతి లేదని అధికారులు బోర్డులు పెట్టాలని, లేదా ఇల్లిగల్‌గా అనుమతి లేని వెంచర్ల చుట్టు వేసిన ప్రహరీ గోడలను కూల్చి వేయాలని గ్రామసభలో ప్రజలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి సదానంద మాట్లాడుతూ నెక్కొండ నుండి అప్పలరావుపేట వెళ్లే దారిలో ఒకే ఒక దానికి ప్రభుత్వ అనుమతి ఉందని అది ఎస్సారెస్పీ కాలువ పక్కన ఉందని ఎకరాల భూమి నెక్కొండ గ్రామ పరిధిలో ఉందని మిగతా నాలుగు ఎకరాల భూమి అప్పలరావుపేట పరిధిలో ఉందని ఆ పరిధిలో ఉన్న స్థలంలో గ్రీన్ ల్యాండ్ విడివిడిగా ఏర్పాటు చేయాలని మేము వెంచర్ నిర్వహణకు తెలిపినామని అలాగే చేస్తారని ఆయన తెలిపారు. గత పాలకవర్గం గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లు, పంచాయతీ అధికారుల పెండింగ్ బిల్లులు మొత్తం ఆనాటి ప్రభుత్వం నిధులను ఫిజింగ్‌లో పెట్టి వేరే వాటికి మళ్ళించారని నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఆ బిల్లులో చెల్లించేలోపే బ్యాంకులకు సంవత్సర లెక్కలు ఉన్నందున నిలిపి వేసినట్లు సమాచారం కారణంగా నిలిచిపోయిన ఆ బిల్లులు వారికి వచ్చేలా సభ ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నేతలు మునిన శ్రీనివాస్, ఈదునూరి సాయి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు తోట సాంబయ్యలతో పాటు ఏఈఓ వసంత, ఈజిఎస్, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో టీచర్ ఆత్మహత్యాయత్నం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఓ ఉపాధ్యాయురాలు పాఠశాలలోనే ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట ప్రభుత్వ మోడల్ పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ మోడల్ పాఠశాలలో సైన్స్ టీచర్ హారిక ఆల్ అవుట్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీనితో హారికను తోటి ఉపాధ్యాయులు నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజుల క్రితం క్లాస్ రూమ్‌లో సెల్‌ఫోన్ చూస్తున్నారని ఫోటోలు తీసి తోటి ఉపాధ్యాయుడు సోషల్ మీడియాలో పత్రికల్లో ప్రచారం చేయడం వలన ప్రధానోపాధ్యాయుడు వివరణ కోరకుండానే మందలించాడని మనస్థాపానికి గురైన హారిక ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని వినికిడి. తోటి ఉపాధ్యాయులు గతంలో కూడా ఒక స్కూల్‌లో సస్పెండ్ అయి, ఎలాంటి ఆర్డర్ కాపీ లేకుండానే తిరిగి మోడల్ స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్నాడని అతని ప్రవర్తనపైన తోటి ఉపాధ్యాయులు పూర్తి అసంతృప్తితో ఉన్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ఉగాది వేడుకలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల వ్యాప్తంగా తెలుగువారి నూతన సంవత్సర ఉగాది పండుగ ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం దేవాలయాలలో వేద పండితులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. అల్లాదుర్గం లో శ్రీ మార్కండేయ దేవాలయంలో శీలం కోట నారాయణ చారి ప్రజలకు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమ నర్సింలు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాలరాములు, కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఉగాది పచ్చడి అందజేశారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గొండా రఘుపతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో బుధవారం రేణుక ఎల్లమ్మ అతిథి గృహంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గొండ రఘుపతి, గౌరవ అధ్యక్షులు భూమయ్య, ఉపాధ్యక్షులు వీరేందర్, రమేష్ ప్రధాన కార్యదర్శి కృష్ణ, కార్యదర్శి పాపయ్య చారి, కోశాధికారి వెంకట్రాంరాం, సలహాదార్ శివకుమార్, కార్యవర్గ సభ్యులు సాయిలు, రాజు, నరేష్, వెంకట్, శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు మాట్లాడుతూ నాతోటి జర్నలిస్టులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నా శాయశక్తుల కృషి చేస్తూ పరిష్కరిస్తామన్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పని చేస్తుందని తెలిపారు.

## పార్లమెంటరీ అబ్జర్వర్ గా మతీన్ ఖాన్



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి ఎన్నికల మైనారిటీ అబ్జర్వర్‌గా భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన మతీన్ ఖాన్ నియమితులయ్యారు.భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మతీన్ ఖాన్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించిన పార్టీ నాయకులు మంగళవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో మతీన్ ఖాన్ ను నియమించడం పట్ల మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తమౌతుంది.ఈ సందర్భంగా మతీన్ ఖాన్ మాట్లాడుతూ తనను నియమించిన మంత్రి వర్యులు శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై బాద్యత పెరిగిందని నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపునకు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలుచేస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు.శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలుపొందుతారని అన్నారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండలకేంద్రంలో యువజన నాయకులు మతీన్ కాన్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. తన్నీరు రాఘవేంద్ర, దాగం సంతోష్, చిటికేసి చక్రధర్,నెన్నెల గట్టయ్య, గోల్కొండ ప్రణయ్, నాగరాజు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన వరిధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్ అన్నారు. మండలంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మీనన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ఖర్చు అవుతుందని ఈ ఖర్చును రైతుల శ్రమను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పిఏసిఎస్ నెక్కొండ యాజమాన్యం నేరుగా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఖర్చును, శ్రమను తగ్గించుకోవాలని వారన్నారు. రైతులు పండించిన పంటను తాలు, మట్టి లేకుండా చూసుకోవాలని, లేని యెడల మిల్లర్లు కటింగ్ చేస్తారని దీని వలన రైతు నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని అందుకోసమే రైతులకు ఒక రోజు అవగాహన జిల్లా స్థాయి అధికారులు మార్కెట్ యార్డులో కల్పించారని గుర్తు చేశారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు పెద్ద కొరుపోలు, చిన్న కొరుపోలు, నాగారం, దీక్షకుంట, అప్పలరావుపేట గ్రామాలలో నెక్కొండ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఏసిఎస్ సిఈఓ మోడెం సురేష్, ఏఈఓ వసంత, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో సుమారు 5 నుండి 10 ఎకరాలలో బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామని, వేసవి కాలం దృష్ట్యా మొక్కలను ఎప్పటికప్పుడు నీరు అందించాలని వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టు ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు. నర్సరీలోని మొక్కలకు సిబ్బంది సమయానికి నీరు అందించాలని అన్నారు. మొక్కల పెంపకంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రఘు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్‌ను సన్మానించిన ముంజల భిక్షపతి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు సబ్ రిజిస్టర్ అధికారిగా ఖమ్మం జిల్లాకు చెందిన సృజన్ పదవి బాధ్యతలు స్వీకరించగా డాక్యుమెంట్ రైటర్ ములుగు జిల్లా నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ముంజల బిక్షపతి గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రర్ అధికారి ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించాలని నిస్వార్థంగా సేవ చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అవినీతి అక్రమాలకు తావు లేకుండా క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించాలని ఆయన అన్నారు.

## ఆలోచనతో ఒక్కటైన యూత్ ఆదర్శంగా ముందుకు..



**ప్రజాపక్షం/మెదక్‌ప్రతినిధి :** ఆలోచన వచ్చింది తరువాయి.. యూత్ గా అందరూ ఒక్కటయ్యారు.. పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మెదక్ జిల్లా హావేలిఘనపూర్ మండలం ముద్దుల్ వాయి గ్రామంలో 20 మంది ఎస్సి కాలనీకి చెందిన యూత్ సభ్యులు ఉన్నారు. గ్రామానికి ఏదైనా చెయ్యాలనే ఆలోచన వచ్చింది తరువాయి అందరూ ఒక్కటయ్యారు. ఎస్సి యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. మంచి చెడులకు ముందుంటూ ఆపదలో ఉన్నవారికి తమకు తోచినంత ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి చెందిన గంగపురం ఎల్లమ్మ మంగళవారం అనారోగ్యంతో చనిపోయింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఎస్సి యూత్ అసోసియేషన్ సభ్యులు 2500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే బుధవారం అదే గ్రామంలో చాకలి సరోజనమ్మ అనారోగ్యంతో కన్నుమూసింది. ఆమె అంత్యక్రియల కోసం ఆమె కుమారునికి ఎస్సి యూత్ అసోసియేషన్ సభ్యులు 2000 ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నా ఎస్సి యూత్ అసోసియేషన్ సభ్యులు గంగాపురం ప్రవీణ్, ప్రశాంత్, ఆనంద్, దినాకర్, రాము, మధు, కొల్పుల రాజు, మహేష్, కుమార్, గణేష్, మల్లేశ్, నితిన్, రవీందర్, శివ, ప్రవీణ్ లను మాజీ సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో పాటు గ్రామస్తులు,యువకులు ప్రశంసించారు.

## కెసిఆర్‌ను కలిసిన బిసి సెల్ అధ్యక్షులు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఉగాది క్రోధి నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మంగళవారం మార్క్యూక్ మండల టిఆర్‌ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కనకయ్య ముదిరాజ్ కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన పంచాంగ శ్రవణం సందర్భంగా మాజీ సీఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులతో ఆయన కాసేపు ముచ్చటించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్లు ఉడెం కృష్ణారెడ్డి, గుండా రంగారెడ్డి, జెడ్పిటిసిలు బాలు యాదవ్, డాక్టర్ మల్లేశం, మంగమ్మ రామచంద్రం, ఎంపీపీలు పాండుగౌడ్, లత రమేష్ గౌడ్, దాసరి అమరావతి, కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్ రెడ్డి తదితరులు కేసీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మెదక్ ఎంఎల్ఏను కలిసిన మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్‌ను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కావేరి వెంకట్ రెడ్డిలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మనోహరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేయాలని మైనంపల్లి రోహిత్ మహిపాల్ రెడ్డి కి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి బహుమతిగా ఇస్తామన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



### ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్ల తనిఖీ డిప్యూటి డిఎంహెచ్ఓ ప్రకాశ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లను జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశాల డిప్యూటి డిఎంహెచ్ డాక్టర్ ప్రకాశ్, బృంధం మేరకు బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అనవసర మైన అబార్షన్లు చేసిన, సి సెక్షన్ ఆఫరేషన్లుచేసిన వారిపైన చట్ట రీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రుల్లో అనుమతి లేకుండా స్కానింగ్ సెంటర్‌లు, ల్యాబ్‌ను ఏర్పాటుచేస్తే సీజ్ చేస్తామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిని నిర్వహించాలంటే తెలంగాణ ప్రభుత్వం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అన్ని అనుమతులు ఉండాలని కోరారు. ఎవరైనా అతిక్రమించి రిజిస్ట్రేషన్ లేకుండా, అనుమతులు పొందకుండా నిర్వహించినట్లయితే వారి ఆస్పత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాతశిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటి డెమో అనిల్ కుమార్, ఎల్‌డి కంప్యూటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యుల పరామర్శ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ ఉద్యమకారుడు సాంబరాతి మల్లేషం భార్య మమత ఇటీవల కీడ్ని సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మృతిచెందారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన మమత కుటుంబాన్ని బుధవారం ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి పరామర్శించారు. అనంతరం మమత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) కేంద్ర కమిటి సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబూరావు, కేశెట్టి సదానందం, కొత్తకొండ రాజమౌళి, అనుమాల రమేష్, పవన్, స్థానికుతులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపర్చిన ఉగాది బాల కవి సమ్మేళనం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** లీడ్ లైబ్రరీ అండ్ లిటరరీ సెంటర్ వ్యవస్థాపకులు, కవి కాసుల రవికుమార్ అధ్యక్షతన ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకోని బాల కవి సమ్మేళనం నర్సంపేట పట్టణంలోని సంజీవని ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆశ్రమ చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, ఆయన సతిమణి వినోధ, సీనియర్ కవి కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డిలు పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ప్రకృతి, సెల్‌ఫొన్‌ల ప్రభావం గురించి విద్యార్థులు తాము రాసిన కవితలను ఎంతో ఆనందంగా చదివి వినిపించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యామును రోడ్లపై ఆరబెట్టవద్దు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు పండించిన ధాన్యాన్ని కోతలు కోసే సమయంలో రోడ్డుపై దాన్యం ఆరబెట్టడం జరుగుతుంది. ఇలా ఆరబెట్టడం వల్ల ప్రతి ఏటా ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని అయిన అన్నారు. ఆ కుటుంబాలు పెద్దను దిక్కును కోల్పోవడం వల్ల వారి వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. దయచేసి ఇతరులు మీ వల్ల రోడ్డు ప్రమాదానికి గురికాకుండా ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టకండి, రోడ్లపై వరి మరియు మక్కలు ఆరబెట్టినచో అట్టి యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికల హామీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కార్

### ఎంపీ ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెబుదాం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడగాలని బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, నాచగిరి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలు పేరుతో ప్రజలను మరోసారి సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే గటంలో ఇచ్చిన హామీ మేరకు రెతులు పండించిన పంటలకు రూ 500 బోనస్ చెల్లించాలని, ఏకకాలంలో రూ రెండు లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోతున్నప్పటికీ సాగునీరు అందించక అన్నదాతల ఉసురు పోసుకుంటున్న ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఆలాగే నిరుద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదని, అంతేగాకుండా తమ పార్టీ నేతలను మభ్యపెడుతూ, భయ భ్రాంతులకు గురిచేసి, అక్రమ కేసులు బనాయిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే ఈ ప్రాంత అభివృద్ధికి శ్రమించిన బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ, రంగనాయక సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంతో బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుండగా, నిర్వాసితులకు సైతం పూర్తి స్థాయిలో న్యాయం చేసినట్లు చెప్పారు. అయితే ఎవరో ఒకరు మిగిలిపోయినప్పటికీ ఆయనకు అండగా నిలిచి ముంపు బాధితులు గెలిపించుకుంటే ఎంపీగా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తారని హితవు పలికారు. అవగాహన లేని కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతలను నమ్మి మోసపోవద్దని, అభివృద్ధిపై పూర్తి అవగాహన కలిగిన కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో మెదక్ తో పాటు 15 పార్లమెంటు స్థానాలను దక్కించుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు రాజు, గణేష్, భగవాన్, యాదగిరి, భాస్కర్, మల్లికార్జున్, పాండు, చందు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఎమ్మార్పీఎస్ తో పాటు అనుబంధ సంఘాల నేతలు గజ్వేల్ లో బుధవారం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పేర్కా పర్శ రాములు మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. దళితుల్లో 20 శాతం ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి, అంతగా లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని, కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మనీ మహేష్, ఆయా మండలాల నేతలు కొక్కొండ నర్సింలు, బొందిస్వామి, భుర్కి ప్రశాంత్, కర్రోళ్ళ మల్లేష్ పాల్గొన్నారు.

## ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో

**ప్రజాపక్షం/రేగోడు :** మండలంలోని మర్పల్లి నుండి రేగోడు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మార్గమధ్యంలో నిలిచిపోయిందని ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తిత్వం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా బ్రిడ్జ్ నిర్మాణ పనులు దాదాపు 500 మీటర్లు మార్గమధ్యంలో నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ కిట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/కొండాపూర్ :** సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం తేర్పోల్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు జన హృదయ నేత ,ప్రజల మనిషి మీ సతీష్ ముదిరాజ్ కిట్స్ (కిరాణా సామాను ) అందించారు. ఈ పందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ అనేది పేద, ధనిక ,అన్ని వర్గాల వారికి సంబందించిందని ,రంజాన్ పండుగ రోజు అందరు సోదరభావంతో ప్రజలందరు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నేత్రదానం మహాపుణ్యం నంగునూరి సత్యనారాయణ గుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్ :** అన్ని దానాల్లో నేత్రదానం చాలా గొప్పదని నాచారం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ గుప్త అన్నారు. బుదవారం గజ్వేల్ లో ఆర్యవైశ్య సంఘ నాయకులు గోలి కృష్ణమూర్తి మాతృమూర్తి కళావతి (90) అకస్మాత్తుగా మృతి చెందగా, విషయం తెలుసుకున్న నాచగిరి ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ గుప్త బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల అంగీకారంతో కళావతి నేత్రాలు దానం చేయడానికి ముందుకు రావడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో గజ్వేల్ ఐ కేర్ హాస్పిటల్ వారు నేత్రాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేత్ర దానం మరొకరికి చూపు నిస్తుందని పేర్కొంటూ కళావతి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ కిరాణా అడిసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి గుప్త, కొండ పోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ గుప్త, అయ్యప్ప దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్, ఆర్యవైశ్య సంఘం నేతలు శ్రీహరి, కృష్ణమూర్తి, నోముల మహేందర్, బిక్షపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వైభవంగా ఉమా కేదారేశ్వర ఆలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని నాగుసాన్ పల్లి గ్రామ శివారులో గల శ్రీ ఉమా కేదారేశ్వర ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. బుధవారం ఆలయ 41 వార్షికోత్సవన్నికి రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టగా మొదటగా పంచామృతరాలతో శివుడికి అభిషేకం అనంతరం భక్తులు కుంకుమార్చన లో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేయడం తోపాటు అన్నదాన కార్యక్రమం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ చంద్రశేఖర్ శర్మ, రామ్ శర్మ, సందీప్ శర్మ, వంశీ శర్మ, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న గుప్తా, బొమ్మ ప్రసాద్, భూమయ్యా, భూషణం, కావూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుల, మతతత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** పాలకులు ప్రేరేపిస్తున్న కుల, మతతత్వాలకు వ్యతిరేకంగా కార్మికులంతా, శ్రమజీవులంతా పోరాడుదామని ఏఐఎఫ్‌టియూ (నూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడెం మల్లేషం అన్నారు. నర్సంపేట పట్టణంలోని హమాలీ కార్మికుల సమావేశం సంఘం పట్టణ అధ్యక్షుడు మేర్గు జనార్ధన్ అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం, బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలు కార్మిక వర్గం పోరాడి సాధించుకుంటున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చివేసి చట్టం తీసుకు వచ్చిందనానరు. దీని మూలంగా ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాయడమేనన్నారు.

దీనికి తోడు హిందుత్వం పేరుదో దేశంలోని మైనార్టీలపై, దళితులపై, ఆదివాసీలపై దాడులు చేస్తూ హత్య చేస్తూ దేశాన్ని భయాందోళనకు గురిచేయడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలో అధికరాంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ, బిజెపి తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను, రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు.

ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఇప్ప బాబన్న, దేవసాని సాంబయ్య, కడారి కుమరస్వామి, కొనమాల నర్సింగం, యాకయ్య, సదానందం, అశోక్, ఐల్లయ్య, మధు, కుమార్ పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కేసముద్రం :** కాంగ్రెస్ మండల యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్మాణం, కల్వల గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి పై అభిమానంతో మండల కాంగ్రెస్ యూత్ నాయకులు భూక్య రాంచంద్రు నాయక్ సమర్పణలో రూపొందించిన జనం మెచ్చిన నాయకుడు, జయహో సంజీవన్న పాట సీడీని ఆవిష్కరించినట్లు రాంచంద్రు నాయక్ తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చేసిన పనులను పాట రూపంలో తెలిపామని, గ్రామ, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులకు పెద్ద దిక్కుగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులుగా ఉన్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డోర్నకల్ మండల కో ఆర్డినేటర్ నియామకమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్న పాట సీడీ ఆవిష్కరణలో గంట సంజీవ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరేల్లి సతీష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భూక్య మల్సూర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, నాయకులు, మాజీ వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, కొంతం సూర్యనారాయణ, చింతనూరి చిన్న వెంకన్న, పెద్దగాని రవి, పెరుమాండ్ల



ఎల్లా గౌడ్, రావుల మురళీ, పోలేపాక నాగరాజు, కొంతం శరత్, గండి బబ్బీ, కొంతం అశోక్, బిఆర్ఎస్ నాయకులు మోడెం రవీందర్ గౌడ్, సింగంశెట్టి ఏకాంతం, దొనికెని నాగేశ్వర్, భూక్య లక్పతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి ఎద్దడికి తక్షణ చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండలంలో తాగు నీటి నివారణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జగదేవ్‌పూర్ మండల ప్రత్యేక అధికారి శివ ప్రసాద్ సూచించారు. బుధవారం ఎంపిపి కార్యాలయంలో అధికారులతో తాగు నీటి ఎద్దడిపై సమీక్ష నిర్వహించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి సమస్య జఠిలం కాకుండా చూడాలని పేర్కొన్నారు. వర్షాలు పడే వరకు తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరి, ఎంపిఒ శ్రీనివాస్‌వర్మ, వ్యవసాయాధికారి వసంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లఘిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ప్రభుత్వం అమోదించిన విత్తనాలు, మందులు మాత్రమే విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట రిత్యా చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ హెచ్చరించారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో వ్యవసాయాధికారితో కలిసి పురుగు మందులు, ఎరువుల దుకాణాలను ఆఖస్మీకంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువులు, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, మందులు విక్రయించిన డీలర్లపై పిడియాక్టు కింద కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** ఉన్నత విద్య అభ్యసించిన యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇతరులకు జీవనోపాధి కల్పించాలని జగదేవ్‌పూర్ ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్ అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో ఆర్టీసి ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుకాణాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వయం శక్తితో ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కవితా శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేశం, హనుమంత రెడ్డి, చిరంజీవి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిపిలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనను బలపరుస్తూ బుధవారం నాడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ల ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, శివ్వంపేట మండల మాజీ ఎంపీపీ గోవింద నాయక్ లతోపాటు సుమారు 100 మంది టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఆవుల రాజిరెడ్డి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాలా తీసిందన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే వేలకోట్ల నిధులు దోచుకుని తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదని పేర్కొంటూ ఇప్పుడు ఆ ఫలితాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అందరూ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారిని స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ద్వారా కాంగ్రెస్ పార్టీ పనితీరు నిరూపితం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి, శేష సాయి రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ శివంపేట్ నవీన్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షుడు మల్లేశం, రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, కాగజ్, మాదుర్ మాజీ సర్పంచ్ శివకుమార్, నాయకులు, అల్తాఫ్, నరసింహారెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

## నేడే బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ప్రజాపక్షం/కొండపాక :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కరువు తాండవిస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఉమ్మడి కొండపాక మండల విలేకరుల సంఘం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు.దుద్దెడ వైష్ణవి గార్డెన్లో వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ఎత్తున సభ నిర్వహించడం జరుగుతుందని, గులాబీ సైనికులు కదలి రావాలని అన్నారు.పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను దిశా నిర్దేశం చేయడం కోసం




మాజీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సిద్దిపేట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండలంలోని ఎంపీపీ, జడ్పీటిసి గ్రామాలలోని మాజీ తాజా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 106మంది ఉద్యోగులపై వేటు



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి :** ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన 106 ఉద్యోగులకు వేటు వేస్తూ సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 7న సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డికి మద్దతుగా రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొనటంతో సిద్దిపేట జిల్లా బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. అలాగే బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన ఎన్నికల అధికారి బిఆర్ఎస్ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఈజిఎస్, సెర్ప్ ఉద్యోగులను సస్పెంచ్ చేశారు. ఒకే ఓసారి జిల్లాలో 106 మంది ఉద్యోగులను తొలగించటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశమైంది. 38 మంది సెర్ప్ ఉద్యోగులు, 14 మంది ఎపిఎంలు, 18 మంది సిసిలు, వివోఏలు 4గురు, సిఓ 1, ఆడిటర్ ఒకరు ఉన్నారు. అలాగే 68 మంది ఈజీఎస్ ఉద్యోగులున్నారు. ఎపిఓలు 4గురు, ఈసిలు 7గురు, టిఎలు 38, సిఓలుల 18, ఎప్ఎ 1 ఉన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక మాత బోనాల ఊరేగింపు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా మాత బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన తెలుగు కొత్త సంవత్సరాది లోగిలిలో రేణుకా మాత ఎల్లమ్మ బోనాలు కార్యక్రమం చేపడతామని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చాలా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రేణుకా మాత దీవెనలు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని వేడుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనిషి తీగల ఎర్ర గౌడ్, రమేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు..

### యువకుడు మృతి



**ప్రజాపక్షం/బెజ్జంకి :** అదుపుతప్పి కారు చెట్టును ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బేగంపేట గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గూడెం గ్రామానికి చెందిన హన్మాండ్ల సందీప్ రెడ్డి (29) అతని మిత్రుడు వడ్లూర్ గ్రామానికి చెందిన రాజు ఇద్దరు కలిసి వోక్స్వాగన్ ఫోలో కారు నెం.AP15BE6767 లో రాత్రి లక్ష్మీపూర్ నుండి గూడెం వెళ్తుండగా బేగంపేట గ్రామ శివారులో కారు అదుపు తప్పి చెట్టును ఢీకోనగా కారు డ్రైవింగ్ చేస్తున్న సందీప్‌కు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు.రాజుకు స్వల్ప గాయాలవ్వగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి హన్మాండ్ల రామచంద్రారెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాధితునికి హెల్పింగ్ హండ్స్ యూత్ చేయూత



**ప్రజాపక్షం/ గార్ల :** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై కాలు విరిగడంతో చికిత్స అనంతరం గత కొన్ని రోజులుగా ఇంటి వద్దే ఉంటూ చికిత్స పొందుతున్న, పెద్ద క్రిష్టాపురం గ్రామానికి చెందిన గుగులోత్ యువరాజ్ కుటుంబానికి అదే గ్రామానికి చేందిన వాట్స్అప్ హెల్పింగ్ హండ్స్ యూత్ యువకులు 10 వేల రూపాల విలువ చేసే నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో భూక్య హరినాయక్, దారావత్ భీమ్ సింగ్, గంగావత్ అరుణ్ , ఎస్‌కె.సర్వర్ పాష, తదితరులు పాల్గోన్నారు.

## గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** శ్రీరామకోటి భక్త సమాజం నిర్వహిస్తున్న గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతమని గజ్వేల్ సిఐ సైదా నాయక్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా పోలీస్ అధికారులు, సిబ్బందికి గోటి తలంబ్రాలు అందజేశారు. భద్రాచల సీతారాములు కళ్యాణంలో భాగస్వాములు అయ్యే అవకాశం ఈ గోటి తలంబ్రాలతో రావడం ఆనందంగా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు శంకర్, యాదగిరి, ఏఎస్ఐ పండరీ, గోపాల్ గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, అమరెందర్ పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ నాగరాజు దంపతులకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజురాజేశ్వరిల 35వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసి పూలబొకేలు అందచేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, 56వ డివిజన్ అధ్యక్షుడు బీరం రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొంక హరిబాబు, హసన్‌పర్తి మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, కార్పోరేటర్లు అరుణకుమారి, జన్నుశిభారాణి అనిల్‌కుమార్, సిరంగి సునీల్‌కుమార్, నాయకులు రుద్రోజు మహేంద్రనాథ్, రమేశ్‌గౌడ్, అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, సంధ్యగౌడ్, విజయ్‌కుమార్, మహేందర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వివాహ వార్షికోత్సవం సందర్భంగా 43వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి శాలువాత సత్కరించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# మార్కండేశ్వర ఆలయంలో పంచాంగ శ్రావణంలో పాల్గొన్న గడ్డం జనార్దన్



ప్రజాపక్షం/జహీరాబాద్ : ఉగాది పర్వదిన సందర్భంగా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 5:30గంటలకు శ్రీ వేణుభట్టు ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణమును శ్రీ భక్త మార్కండేశ్వర మందిర ప్రాంగణంలో నిర్వహించారు. అనంతరం ఆహుతులకు షడ్రుచుల పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఎంతో నైపుణ్యత గల కోలాటంను శ్రీ పెగడ రాములు ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమం పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధాన్ మాట్లాడుతూ చేదు తీపిల కలయికే ఉగాది పర్వదినం అని, హైందవ సమాజానికి ఉగాది పండగ అంటే నూతన సంవత్సరం అని అన్నారు. కార్యక్రమంలో కర్డాస్ మనోహర్, గడ్డం నాందేవ్, కనుకుంట్ల నరసింహులు, పద్మ రమేష్, ఒగ్గు విట్టల్, కొండ శివరాజ్, పగిడిమర్రి రాములు నేత, కర్డాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, దోమల పందరి, బండారి సుదర్శన్, బండారి సుధీర్, గుంజేటి విజయ్, బిజ్జదశరథ్, పల్లె తుకారం, సంగ్గశ్రీనివాస్, పెగడ శ్రీనివాస్, గాజుల రామలింగం, జెట్ల శివకుమార్, గుండ్ల మల్లయ్య, మరెల్లి వెంకటయ్య, గడ్డం పాండు, గూడ జగన్, అరిగే అంజయ్య, సంగ్గవిట్టల్, గుజ్జరి రాందాస్, మంత్రి వీరేశం, గద్దెవెంకటేశం, నీలిరాజేష్ మేనేజర్, కుల బాంధవులు అప్పం వెంకటేశ్వర్లు, గాజుల లక్ష్మయ్య, బీమనిపల్లి సుభాష్, గౌంటెల మహేష్, కర్డాస్ శ్రీనివాస్, బోడ పెంటయ్య, గాజుల విట్టల్, దేవదేశి రాములు, సోమ అనిల్, బండారి ప్రమోద్, గద్దె నర్సింలు, అప్పం పందరి, నామాల సునీల్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఒంటి పూట విధులు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : బల్దియా లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి నేటి (గురువారం) నుండి ఒక్క పూట విధులు నిర్వహిస్తారని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు (ఒక పూట మాత్రమే) విధులు నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, వేసవి కాలం నేపథ్యంలో పారిశుధ్య సిబ్బంది వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓ ఆర్ ఎస్) ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచాలని ఇప్పటికే ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

## కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి విరాళం

ప్రజాపక్షం/బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డిపల్లెలో కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి ఇమ్మడి జితేందర్‌రెడ్డి రూ.30వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని కేసిరెడ్డిపల్లెలో కుమ్మరి సంఘం భవనానికి ఇమ్మడి జితేందర్‌రెడ్డి రూ.30వేలు విరాళంగా అందించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కుమ్మరి సంఘం అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అమలుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, ఐలయ్య, బాలనర్సయ్య, రాములు, నర్సింహులు, నాగరాజు, సత్తయ్య, యాదగిరి, కిష్టయ్య పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. నెల వంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని ఆయన తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## శరీర దానానికి ముందుకు వచ్చిన బచ్చమ్మ



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి : మరణానంతరం తన శరీరం సమాజానికి ఉపయోగపడాలని ముందుకు వచ్చి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది బచ్చమ్మ, మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన పెండెం బచ్చమ్మ మరణానంతరం తన పార్థీవదేహాన్ని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు అందజేసేందుకు ముందుకు వచ్చింది. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం ఉపయోగపడేందుకు తన మృతదేహం ఉపయోగపడుతుందని తెలుసుకున్న బచ్చమ్మ అంగీకార పత్రాన్ని తెలంగాణ నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలు, శరీరం, బ్రెయిన్ డెత్ అయిన వారి నుంచి అవయవాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో అవగాహన పెంచుకుని ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించాలని కోరారు. బచ్చమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని, అందుకు సహకరించిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్ర నాగేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగి బాదె వెంకన్న, దాత కుటుంబ సభ్యులు గుంటి శశిరేఖ, సురేష్, శ్రీహరి, గజ్జల కళ్యాణ్, చెల్ల కిరణ్ పాల్గొన్నారు.

## రచ్చకెచ్చిన కాంగ్రెస్ తమ్ముళ్లు



రసాభసగా లింగాలఘనపురం సమావేశం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని లింగాలఘనపురం కాంగ్రెస్ తమ్ముళ్లు రచ్చకెక్కారు. ఒకరికి వ్యతిరేకంగా మరొకరు నినాదాలు చేశారు. స్థానిక జడ్‌పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి ఫ్లెక్సీలను చింపేశారు. ప్రతిగా ఆయన అనుచరులు సైతం గొడవకు దిగారు. ఇది అంతా కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి, స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్ ఇంఛార్జీ సింగపురం ఇందిర ముందే జరిగింది. ఈ సంఘటనతో కాంగ్రెస్ నాయకులు విస్తుపోయారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం లింగాలఘనపురం ముఖ్య కార్యకర్తల సమావేశం నెల్లుట్ల సమీపంలోని భ్రమరాంభ పంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి, సింగపురం ఇందిర హాజరయ్యారు. నాయకులు అందరు మాట్లాడిన తరువాత ముగింపు సమయంలో బిఆర్‌ఎస్ నాయకుల్ని కాంగ్రెస్‌లో చేర్చుకోవడాన్ని నిరసిస్తూ అసహనం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ లింగాలఘనపురం జడ్‌పిటిసి గుడి వంశీధర్‌రెడ్డి ఫ్లెక్సీలను చించి నినాదాలు చేశారు. ప్రతిగా గుడి వంశీధర్‌రెడ్డి వర్గీయులు సైతం నినాదాలు చేశారు. దీనితో గొడవ పెద్దదైంది. ఎంత వారించినా ఎవరు వినిపించుకోలేదు. సింగపురం ఇందిర కలగజేసుకొని పార్టీ నాయకుల ఆదేశాలకు అందరు కట్టుబడి ఉండాలని కోరడంతో సద్దుమనిగింది.

### కడియం కావ్య గెలుపుకోసం కృషి చేయాలి : శ్రీహరి, కావ్య, ఇందిర

కాంగ్రెస్ వరంగల్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం అందరు కష్టపడాలని ఎంఎల్‌ఎ కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంఛార్జీ సింగపురం ఇందిరపు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బలమైన వ్యక్తి అని కేసీఆర్ లాంటి వ్యక్తిని ఢీకొనడమే కాకుండా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంతో కీలకభూమిక పోషించాడన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల మాటలు నచ్చకనే తాను కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని కడియం శ్రీహరి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ఇందిర పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి సారధ్యంలోనూ పాత కాంగ్రెస్ నాయకులు ఎవరికీ అన్యాయం జరగదన్నారు.

### దేశంలో అధికారం కాంగ్రెస్‌దే : కడియం కావ్య

దేశంలో అధికారం కాంగ్రెస్‌దే అని వరంగల్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. రాహుల్‌గాంధీ సారధ్యంలో కాంగ్రెస్ ప్రజల పార్టీగా వెలుగుతుందన్నారు. రాగుల్ గాంధీ పాదయాత్ర యువత, నిరుద్యోగులు, మహిళలు ఆకర్షించిందన్నారు. బిఆర్‌ఎస్ నాయకుల మాటలు నచ్చకనే తాను కాంగ్రెస్‌లో చేరానన్నారు. బిఆర్‌ఎస్ టిక్కెట్టు ఇచ్చినా నిరాకరించానంటే అర్థం చేసుకోని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జగదీష్‌చందర్‌రెడ్డి, గుడి వంశీధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు.

## స్వీయ రక్షణ కోసం కరాటే శిక్షణ



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకులంలో విద్యార్థులకు కరాటే శిక్షణ, యోగ తరగతులు ప్రారంభించారు. కరాటే,యోగ సెల్ఫ్ డిఫెన్స్ తరగతుల కోచ్ రవళి ఆధ్వర్యంలో విద్యార్థులు అభ్యసం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ మాట్లాడుతూ కరాటే శిక్షణ, యోగ బాలికల స్వీయ రక్షణతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంచుతుందన్నారు. పాఠశాలలో చదువుతున్న బాలికలందరికీ శిక్షణ అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిఇటి నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్‌లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కట్టారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మహ్మద్ సమీయొద్దీన్ నాయకులు శ్రీధర్ యాదవ్ , బొద్దుల క్రిష్ణ, గోదల సాయిరాం లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ వారికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంత్ రాజ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ కౌన్సిలర్ అనీల్ కుమార్, బొజ్జ పవన్, మధుసూదన్ రావు, దుర్గాప్రసాద్, ప్రవీణ్, గంగాధర్, సలీమ్ ఉన్నారు.

## మల్లన్నస్వామి కృపతో రైతులు బాగుండాలి

ప్రజాపక్షం/శివ్వంపేట : మల్లన్నస్వామి కృపతో రాష్ట్రంలో రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్నస్వామి జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై స్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఆధ్యాత్మిక క్షేత్ర పెరుగుతుందని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరు భక్తిభావం పెంచుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, శ్రీశైలంయాదవ్, చెన్నానాయక్, మర్రి మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హన్మకొండలో రోడ్డు ప్రమాదం

### ఇద్దరు యువకుల మృతి



ప్రజాపక్షం/హన్మకొండ : హన్మకొండ పట్టణంలోని వడ్డేపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ విషాద ఘటన బుధవారం ఉదయం జరిగింది. వివరాలలోకి వెలితే కాజీపేట నుంచి హన్మకొండ వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ కాలనీ నుండి వడ్డేపల్లి వైపు వెళుతున్న కారును ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వీరిని కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, ఆశ్రవ్‌లుగా గుర్తించారు. ఇద్దరూ కాజీపేట నుంచి హన్మకొండ వైపు వస్తుండగా రెవెన్యూ కాలనీ నుంచి వడ్డేపల్లి వైపు వెళ్తున్న కారును ఢీకొట్టారు. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన సోమ లక్ష్మి



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : టీపీసిసి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశానుసారం స్టేషన్ ఘన్ పూర్ శాశనసభ్యులు కడియం శ్రీహరిని, వరంగల్ ఎం.పి అభ్యర్థి కడియం కావ్య పుట్టిన రోజు సందర్భంగా హన్మకొండ ఎక్సయిజ్ కాలనీలోని వారి నివాసంలో మర్యాద పూర్వంకగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం



యునెస్కో రామప్పకు కోడ్ కూత వినబడలేదా...?

## బెల్టు నియంత్రణ జరిగేనా...?

## ప్రాణాల మీదకు తెచ్చిన బెల్టు మద్యం

## సినిమా షూటింగ్ అనుకుంటున్న స్థానికులు

## పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** ఎన్నికల కోడల్ అమలులో ఉన్న సమయంలో గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, మనీని అదుపులో పెట్టాల్సిన సమయంలో అధికారుల వైఫల్యం ఎన్నికల కమిషన్‌ను అభాసుపాలు చేస్తుంది. జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా అనే అనుమానాలకు తావిస్తోంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో బెల్టు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతుంది. వీకెండ్ పార్టీల పేరుతో ఇక్కడికి వస్తున్న వచ్చిన యువకులు ఆదివారం సాయంత్రం రామప్ప సరస్సు తూము వద్ద స్నానాలు చేస్తున్న సమయంలో మద్యం సేవిస్తూ ఘర్షణ పడి పొట్టు పొట్టు కొట్టుకున్న విషయంలో స్థానికంగా విచ్చలవిడిగా బెల్టు మద్యం అమ్మకాలతో చల్లని బీర్లు సేవిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకున్నట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోనే ఇష్టారాజ్యంగా బెల్టుషాపుల్లో మద్యం దొరుకుతున్న తీరు అధికారుల అసమర్థతకు, రాబోయే ఎన్నికలను మద్యం ప్రభావితం చేసే అంశాలను స్పష్టం చేస్తోంది. ఎన్నికల కోడ్ రామప్ప దేవాలయం వరకు వినబడలేదని ఇక్కడ మద్యం వ్యాపారులు చెప్పిందే నడుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

### సినిమా షూటింగ్‌ను తలపించిన తాగుబోతుల ఫైటింగ్

రామప్ప సరస్సు తూము వద్ద స్నానాలు చేస్తున్న సమయంలో రెండు వర్గాల మధ్య జరిగిన తాగుబోతుల ఫైటింగ్ సినిమా షూటింగ్‌ను తలపించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు యువకులు మద్యం సేవిస్తూ ఎంజాయ్ చేస్తుండగా భూపాలపల్లి నుండి వచ్చిన కొందరు యువకులు అదే ప్రాంతానికి మద్యం సేవించేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ జరుగగా సినిమా స్టైల్‌లో బీరు సీసాలతో బీభత్సంగా కొట్టుకున్నారు. ఈ క్రమంలో కారులో పారిపోతున్న క్రమంలో ముగ్గురు యువకులను రామప్ప దేవాలయం సమీపంలో అడ్డగించి మరోసారి చితకబాదిన యువకులు కారును సైతం పట్టుకెళ్ళినట్లు చెబుతున్నారు. వీకెండ్ వచ్చిందంటే రామప్పకు వచ్చే వారికి ఇక్కడ చల్లని బీర్లతో పాటు అన్ని రకాల మద్యం లభించేలా వైన్స్ షాపుల యజమానులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా రామప్ప పరిసరాలలో అనుమతులు లేకుండా బెల్టు దందా జోరుగా కొనసాగుతున్న జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఇప్పటి వరకు గుడుంబా తప్పా బెల్టుషాపులపై దాడి చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఎన్నికల కోడ్‌లోనే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోని పరిస్థితిలో ఉంటే మిగతా సమయంలో మద్యం వ్యాపారులకు నిత్యం సహకరిస్తున్న తీరును అర్థం చేసుకోవచ్చు

### ఇంటిలిజెన్స్ ఉన్నట్టా?..లేనట్టా?

సమస్యలు ఉత్పన్నం కాకముందే గ్రామాలలో ప్రతి విషయాన్ని తెలుసుకోవాల్సిన ఇంటలిజెన్స్ అధికారులు మండలంలో ఉన్నట్టా...లేనట్టా? అనే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికే కల్తీ మద్యం మేడారం జాతరకు తరలించిన విషయంపై పలు పత్రికలలో సమాచారం ఇచ్చిన ఇప్పటి వరకు స్పందించని ఇంటలిజెన్స్ అధికారులు మండలంలో బెల్టు దందా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల రామప్పలో డ్రగ్స్ సేవించడంతో పాటు ఇక్కడ బెల్టు షాపుల్లో లభించే మద్యం తీసుకొని వెళుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడి యువకులు మరణించిన సంఘటనలు జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### బెల్టు నియంత్రణ జరిగేనా..?

వెంకటాపూర్ మండలంలో రెండు మద్యం షాపులు ఉన్నాయి. నిత్యం బెల్టుషాపులకు మద్యాన్ని తరలిస్తున్నారు. ఎన్నికల కోడ్ సమయంలోనూ ఇదే తంతు కొనసాగుతున్న అధికారులు మాత మద్యం షాప్ యజమానులకు కొమ్ము కాస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. రామప్ప పరిసరాల్లో శని, ఆదివారాలు వస్తే మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మద్యం సేవించే వారిని పట్టుకొని కేసులు చేసే బదులు మద్యం అమ్మకాలను నియంత్రించాలనే కనీస జ్ఞానం లేని అధికారుల తీరు పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గొడవలకు కారణమవుతున్న బెల్టు మద్యం విక్రయాలను అరికట్టి రామప్ప పరిసరాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా బోనాలు, పాచిపండ్ల ప్రదర్శన



**ప్రజాపక్షం/కొడిపల్లి :** మండలంలోని మొట్రాజ్‌పల్లి గ్రామంలో బుధవారం గ్రామదేవతలైన దుర్గమ్మ పోచమ్మ గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించార అందంగా ముస్తాబు చేసిన బోనాలను మహిళలు గ్రామ పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతో తీసుకువచ్చి ఆలయాల చుట్టూ ప్రదక్షణ చేసి అమ్మవారి లకు బోనం సమర్పించారు పోతురాజుల నృత్యాలు గ్రామంలో కోలహాలంగా నెలకొంది. గ్రామంలో ఉత్సవాలన పురస్కరించుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్, మండల పార్టీ అధ్యక్షుడు రామా గౌడ నాయకులు కిషోర్ గౌడ్, అమర్ సింగ్ రాథోడ్, గ్రామ పెద్దలు సత్య గౌడ్, నర్సింలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇ.జోనాతో, వర్ధన్నపేట తహశీల్దార్ విజయ్ సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ సిఓ వెంకన్న, వ్యవసాయ అసిస్టెంట్ అధికారి మౌనిక, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్



జిల్లా ఎస్‌పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ చెన్నూరి రూపేశ్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ప్రజలల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపోదించి ,శాంతి యువ వాతవరణంలో ఎన్నికల నిర్వహణే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈయన మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి సంఘ విద్రోహ శక్తులు అల్లరి మూకల నుండి ప్రజలలో ధైర్యాన్ని నింపి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తునానమన్నారు. జిల్లా ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ విలువైన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో నిర్వహణలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ యన్ భాస్కర్ ఆర్‌ఐలు రామారావు , హన్మి రెడ్డి సుదీర్ కుమారు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండర్స్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది సంగారెడ్డి టౌన్ రూరల్ ఎస్‌ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌తో మత సామరస్యం వెల్లివిరుస్తుంది



**ప్రజాపక్షం/జహీరాబాద్ :** సామూహిక ఇఫ్తార్లతో మత సమరస్యనికి ప్రతీకలుగా నిలుస్తాయని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉందని, కొందరు రాజకీయ స్వార్థంతో మతల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతిస్తున్నారని న్యాల్కల్ మండల జడ్పిటిసి స్వప్న భాస్కర్ తెలిపారు. మంగళవారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి న్యాల్కల్ మండలంలోని గుంజేటి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో న్యాల్కల్ మండల జడ్పిటిసి హాజరయ్యారు. రోజా విరమణలో భాగంగా పార్టీ శ్రేణులను ఖర్జురా పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి స్వప్న భాస్కర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజులపాటు ముస్లిం సోదర సోదరీమణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, కొందరు తమ స్వార్థంతో రాజకీయ లబ్ది కోసం మతల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతుందని అన్నారు.

కార్యక్రమంలో గుంజేటి బిఆర్ఎస్ నాయకులు పట్లుర్ ప్రభాకర్, చాకలి జగన్నాథ్, బొమ్మ రవి, రాంతీర్థ్ సర్పంచ్ విజయ్, నాగప్ప, దేవదాస్, ఉప సర్పంచ్ మొగులప్ప, అశోక్, పంతులు యూసుఫ్, అల్లబకాశ్, వాజిద్, మొహమ్మద్ మాజహర్, జహుర్, జమాల్ సాబ్, ఖుత్బొద్దిన్, సద్దాం, అలవొద్దీన్, జమిర్ పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై దాడి..

**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల పట్టణంలోని శ్రీ మల్లికార్జున క్లీనిక్‌లో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు పేకట స్థావరాలపై దాడి జరిపి పేకాట ఆడుతున్న చిలుకూరి రమేష్,ఏనుశెట్టి అమర్నాథ్,బొడిగె శ్రీధర్,ఉప్పులూరి శ్రీధర్,మోటు గౌరినాథ్‌లను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారి వద్ద నుండి 34,890 రూపాయల నగదు,5 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సంధర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ అనుమతులు ఎవరైనా అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆలయ ఈవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఈవో ఎన్నికల కోడ్‌ను ఉల్లంగిస్తు రాజకీయ ప్రలోభాలకు పాల్పడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని స్థానిక నాయకులు,గ్రామస్తులు బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.ఈ సంవత్సరం జాతర ఉ్సవాలకు ఎన్నికల కోడ్ ఉండటం వలన ఆలయ నూతన కమిటీని వేయలేదని జాతర నిర్వహక సమావేశంలో ప్రజా ప్రతినిధులు పాల్గొనకూడదని తెలియజేసి మండల కేంద్రానికి చెందిన కొంత మందిని పిలిచి ఉత్సవ పేరుతో అధికార పార్టీ నాయకులను ప్రోత్సహించి సమావేశం నిర్వహించారని తెలిపారు.రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న ఆలయ ఈవోపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మ ణ్,గుబిరే మల్లేశం,వంగల నరేష్, రాజేశం పాల్గొన్నారు.

# ఇబ్బందులూ లేకుండా తాగునీరు సరఫరా

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** బుధవారం హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతకుమారి త్రాగు నీరు సరఫరా, పాఠశాలల మరమ్మత్తులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ధాన్యం కొనుగోళ్ళు, సిఎంఆర్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలో నీ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, త్రాగునీరు అందించే వనరులను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తాగునీరు సరఫరా చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ప్రారంభించిన సెంటర్ల ల్లో ధాన్యం కొనుగోలల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు.గుర్తించిన ప్రభుత్వం పాఠశాలల్లో అత్యవసర పనులు వచ్చే విద్యా సంవత్సరం లోపు పూర్తి చేయాలని, ఎండ కాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన విధంగా ప్రణాళిక ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ అందించాలని, సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ నరసింహా రావు, అలివేలు, డిపిఓ హరి ప్రసాద్, జెడ్పీ సీఈవో రమాదేవి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ రాజేందర్, డిఎఓ అభిమన్యుడు, డిఎంసివిల్ సప్లై కృష్ణవేణి, డివిఏహెచ్ఓ డా. సుధాకర్, డిహెచ్ఎస్ఓ మరియన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారినీ కళావతి భాయి, మిషన్ భగీరథ ఇంట్ర, గ్రిడ్ ఈఈ కృష్ణ రెడ్డి, సురేందర్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి, రవీందర్, శాంత కుమార్ పాల్గొన్నారు.

# కోండలమ్మ దేవతలను దర్శించుకున్న ఎమ్ఎల్ఏ కోరం కనకయ్య

**ప్రజాపక్షం/గార్ల :** మండల ప్రజలకు, కొండలమ్మ దేవత భక్తులకు ఇల్లందు శాసన సభ్యుడు కోరం కనకయ్య తెలుగు సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ సందర్బంగా మండల పరిదిలోని పినిరెడ్డి గూడెం గ్రామంలో ప్రతీ యేటా అట్టహసంగా నిర్వహించే కొండలమ్మ జాతరలో బుదవారం నాడు ఎంఎల్ఏ కోరం కనకయ్య పాల్గోని దేవతలను దర్శించుకున్నారు. ఎంఎల్ఏ కనకయ్యకు ఆలయ కమిటి వారు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ కనకయ్య మాట్లాడుతూ పండుగ రోజు సాక్షాత్తు అమ్మవార్లు పాముల రూపంలో భక్తులకు దర్శనమివ్వడం అనేది గొప్ప అద్బుత గట్టమని అన్నారు. కొండలమ్మ దేవతలు భక్తులను,ప్రజలను ఎల్లప్పుడూ సుఖ సంతోశాలతో ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.